అర్హులై ఉంటే రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : సర్కారు పాలనలో సంక్షేమ పథకాలకు అర్హులైతే చాలు, రాజకీయాలకు అతీతంగా లబ్ధి చేకూర్చే ఘనత జగనన్న ప్రభుత్వానికే సాధ్యమని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం పొందూరు మండలంలో మొదలవలస సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం పై ఏర్పాటు చేసిన సమావేశంలో సభాపతి తమ్మినేని మాట్లాడుతూ జననేత జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. వీటి నుండి వలు వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. గడవ గడవకు మన ప్రభుత్వం కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రజా సమస్యల అభ్యర్థనల స్వీకరించడంపై సమీక్షించే వారన్నారు. గత సమావేశంలో జగనన్నకు చెబుతాం కార్య క్రమానికి కొనసాగింపుగా జగనన్న సురక్ష కార్యక్రమం రూపకల్పన జరిగింద న్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. శతశాతం పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా కాళ్ల వద్దకే అందు తున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మిగిలిన కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరే విధంగా ప్రయ త్నించడం జరుగు తుందన్నారు. అలాగే ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హెరీల్డ్ డివిజన్, ఆదాయం) మొదలైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందించనున్నారన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కూడిన టీమ్ ప్రతి ఇంటినీ సందర్శి స్తుందన్నారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తున్నారని చెప్పారు. ఈ దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేయటం గొప్ప విషయం అన్నారు. అర్హత గల వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు,ఆదాయ ధ్రువ సర్టిఫికెట్లు, జనన నమోదు సర్టిఫికెట్లు,రేషన్ కార్డులను స్పీకర్ చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతి నిధి కిల్లి నాగేశ్వరరావు, జడ్పిటిసి లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్య క్షులు పప్పల రమేష్ కుమార్, పిఎస్ఈఎస్ అధ్య క్షులు కొంచాడ రమణ మూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదు నాగ రాజు, వైస్ ఎంపీపీ వండన వెంకటరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్, మండల సచి వాలయ కోఆర్డినేటర్ బాడన కృష్ణ, స్థానిక సర్పంచ్ నవ్య, బొడ్డేపల్లి సర్పంచ్ శ్రీవల్లి, స్థానిక నాయకులు రాజేంద్ర, కె.వి నాయుడు, మురళి, బొడ్డేపల్లి చంద్రశేఖర్ , బొడ్డేపల్లి రమణ వైఎస్ఆర్ పార్టీ సర్పం చులు ఎంపీటీసీలు నాయ కులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే దళితుల భవిష్యత్

దళిత నాయకులు ఉద్ఘటన

విశాలాంధ్ర - అరసవల్లి : భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల్లో కనీవిని ఎరుగని పాలనతో నేడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దూసుకుపోతున్నారని, దళితుల భవిష్యత్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైసీపీ వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు పొన్నాడ రుషి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం క్యాబినెట్‌లో తీసు కున్న నిర్ణయాలు సువర్ణాక్షరాలతో లికించాల్సి ఉందన్నారు. భూమి లేని నిరుపేదలకు 1954కు ముందు రిజిస్ట్రేషన్ అయినప్పటికీ తరువాత 1954 నుంచి 20ఏళ్ల తరువాత పూర్తి హక్కులు ఉన్నప్పటికీ ఎసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్ కాలేదన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు బట్టి భూములు క్రయ విక్రయాలు దళితులకే పూర్తి హక్కుల చట్టబద్ధత చారిత్రాత్మకమని అన్నారు. దళిత వాడల్లో శ్మశాన వాటికలకు 1700 గ్రామాలను గుర్తించి 1058 ఎకరాలు కేటాయింపు యావత్తు దళిత జాతి ఆత్మగౌరవం పెరిగిందన్నారు. 266 గ్రామాలకు భూమిని సేకరించి గ్రామానికి ఎకరా ఇవ్వాలని నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన 22లక్షల మందికి మేలు జరుగుతూ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు 54,129,45 ఎకరాలు పంపిణీ చేసేందుకు నిర్ణయించడం ఇది దళిత పక్షపాతి ప్రభుత్వం కాదా అని అన్నారు. దీని ద్వారా 46,935 మంది లబ్దిదారులు లబ్ధిపొందుతారని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైఎస్ఆర్ సీపీ దళిత నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముంజేటి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరక సూర్యనారాయణ, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి బోర్డు డైరెక్టర్ జలగడుగుల శ్రీనివాస్, నల్లపిల్లి భాను ప్రసాద్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఉన్నారు.

కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలలో అధిక ఫీజులు అరికట్టాలి

ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - జలుమూరు : జిల్లాలో ఉన్న కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలలో అధిక ఫీజులను వసూళ్ళ అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు కోరారు. జలుమూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అధిక ఫీజులు వసూలు చేసి చదువుతున్న విద్యార్థులకు ఒత్తిడి చేసి బుక్స్, యూనిఫామ్, ఫీజుల ద్వారా తల్లిదండ్రులపై భారం వేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితి జిల్లా లో ఉందని దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం నరసన్నపేట నియోజకవర్గ ఏఐవైఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్. సాంబశివరాజు, కార్యదర్శిగా జి.కర్ణ వీరుడు, సహాయ కార్యదర్శులుగా ఎ. రాము, బి.ఆమోస్, ఉపాధ్యక్షులుగా ఎం.శ్యామ్, కె.నూకరాజు, కోశాధికారిగా చాణిక్యను ఎన్నుకున్నారు.

న్యాయం దృష్టిలో అందరూ సమానులే : శాశ్వత లోక్‌అదాలత్ జడ్జి సువర్ణరాజు

విశాలాంధ్ర - రణస్థలం : రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా విని యోగించుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలవాలని శ్రీకాకుళం జిల్లా శాశ్వత లోక్‌అదాలత్ న్యాయమూర్తి జ్ఞాన సువర్ణరాజు ఆకా క్షించారు. గురువారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రయోజన సేవల కొరకు లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. న్యాయం దృష్టిలో అందరూ సమాన మేనని, న్యాయానికి ధనిక,పేద అనే తేడా ఉండదని అన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా సుప్రీంకోర్టు అడుగులు వేస్తోందని అన్నారు. భారత రాజ్యాంగం 1976లో తీసుకొచ్చిన అధికరన్ 39ఏ జతచేసి పేద, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించటం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతగా నిర్దేశించారన్నారు. ప్రజా ప్రయోజన సేవల్లో ఎటువంటి సందేహం ఉన్నా శాశ్వత లోక్‌అదాలత్ కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజన సేవలు అనగా పోస్టల్, విమాన సర్వీసులు, టెలిగ్రాఫ్, లేదా టెలిఫోన్, విద్య లేదా విద్యాసంస్థలు, బ్యాంకింగ్ సేవలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్ మరియు రియల్ ఎస్టేట్ సేవలు, విద్యుత్, నీటి సరఫరా, రవాణా శాఖ మొదలగు అంశాలు వస్తాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెంకి సురేఖ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు సంరక్షించే స్టార్ వాకర్స్ క్లబ్ కోశాధికారి బి.దేవీప్రసాద్ ను న్యాయమూర్తి సువర్ణరాజు అభినందించారు.

దహన సంస్కారాలకు రూ.10 వేలు అందజేత

విశాలాంధ్ర - జలుమూరు : మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన సకలభక్తుల వెంకటేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందారు. దీంతో మృతుని కుటుంబానికి వైయస్సార్ బీమా కింద రూ. 1 లక్ష మంజూరు కాగా.. దహన సంస్కారాలు ఖర్చు నిమ్మితం రూ.10 వేలును ముందుగా బాధిత కుటుంబ సభ్యులకు వైసీపీ యువనేత ధర్మాన కృష్ణ చైతన్య గురువారం అందజేశారు. ముందుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి

పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర - పలాస : జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో ప్రతిపక్షాలు ఓర్వ లేకపో తున్నాయని పలాస మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10, 12 వార్డుల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహ నరెడ్డి ప్రభుత్వ పాలన పారదర్శకతకు నిదర్శనమన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్య క్రమంలో 10, 12 వార్డుల కౌన్సిలర్లు ఎస్.గీతారవి, పి.ఉమాకుమారి, ఎస్.సింహాచలం, బెల్లాల శ్రీనివాస్, ప్రసాద్‌రెడ్డి,,బల్ల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర క్రిష్ణారావు, పార్టీ విప్ శంకర్ పండా, కమిషనర్ నాగేంద్రకుమార్, సచివాలయం కన్వీనరు బి.బల్లయ్య, కోఆప్షన్ సభ్యులు బి.సంతోష్, ఎన్.భగీరధి, ఎస్.కామేష్, పి.రత్నాకర్, చిత్తరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, అర్హులైన అందరికీ న్యాయం జరుగుతుందని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం గుణుపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్య క్రమం సర్పంచ్ తిర్రి కామేశ్వరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకున్నారని, అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఫిర్యాదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఇవోఆర్‌డి తిరుమలరావు, ఎ.పివో కేశవరావు, మండల విప్ తిర్రి గునవతి, రాజారావు, నిరంజన్, జోగి అప్పారావులు పాల్గొన్నారు.

కవులు సమాజ నిర్దేశకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నైతిక విలువలు ప్రాది చేసే సమాజ నిర్దేశకులు కవులని 'గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి. స్వామి నా యుడు అన్నారు. గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ తెలుగు విభాగం ఏర్పాటు చేసిన కొమర్రాజు శత వర్ధంతి కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయన వర్తమాన తరం సాహిత్యం ను చదవాలని, ఆ దిశ గా అధ్యాపక బృందం వారిని నడి పించాలని కోరారు. ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు సమా వేశానికి అధ్యక్షత వహించి 'కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగు సాహిత్య వికాశానికి గొప్ప సేవ చేశారని, కనుకనే నూరేళ్ళు గడచినా అటువంటి వారిని స్మరించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో కళా శాల తెలుగు విభాగాదీపతి భమిడిపాటి గౌరిశంకర్ రచించిన 'చైతన్య స్రవంతి 'పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఐ.క్యూ.ఏ.సి.సమనవ్యకర్త డా. మార్తండా కృష్ణ, కే.వి.వి.సత్య న్నా రాయణ, రాజకుమార్, అప్పలనాయుడు, అరుణ, రేవతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని మాణిక్యపురం ఫీడర్,11 కేవీ ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్స్‌లో రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు శిధిలావస్థకు చేరుకున్నాయి.వీటిని తొలగించి కొత్త స్తంభాలు వేసే క్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ జి ప్రసాద్, విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏ ఈ నేతాజీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున మాణిక్యపురం పరిధిలో గ్రామా లైన వరక ,కుసుంపురం, బల్లిపుట్టుగ, మణిక్యపురం పంచాయతీ పరిధిలో గల గ్రామాల కు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

జగనన్న సురక్ష ప్రజలకు వరం లాంటిది : చిరంజీవి నాగ్

విశాలాంధ్ర - ఆమదాలవలస/సరుబుజ్జిలి : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను జల్లెడ పడుతు న్నామని జగనన్న సురక్ష ప్రజలకు ఒక వరం లాంటిదని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని గేదలవానిపేట మరియు సరుబుజ్జిలి మండలం విజయరాంపురం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన వారిని గుర్తించి వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వర రావు, వైస్ ఎంపీపీ శివానంద బాబు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ రవికాంత్ స్థానిక సర్పంచ్ బెండి అప్పలనాయుడు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ బోర చిన్ననాయుడు, సాదు కామేశ్వరరావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కృష్ణ యూనివర్సిటీ విసిగా బిఆర్‌ఏయు మాజీ రిజిస్ట్రార్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కి తొలి రిజిస్టర్‌గా పని చేసిన ప్రొఫెసర్ జిజ్ఞా నమని కృష్ణ యూనివర్సిటీ మచి లీపట్నం విసీగా నియమి తులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి జై శ్యామలరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2008లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఏర్పడ్డాక తొలి విసి ప్రొఫెసర్ ఎస్వి సుధాకర్ హయాంలో ప్రొఫెసర్ జ్ఞానమని చేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా, అకడమిక్ అఫైర్స్, డీన్ గా, ప్రెస్ అండ్ పబ్లికేషన్ డైరెక్టర్గా, జువాలజీ విభాగంలో ఆచార్యునిగా పనిచేసి పదవీ విరమణ చేశారు.

ఐటీఐ లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

జిల్లాలోనీ ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లో తొలి విడత కౌన్సిలింగ్ అనంతరం మిగులు సీట్ల భర్తీకి రెండో విడత కౌన్సెలింగ్కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ రావు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఆసక్తిగల విద్యార్థులు ఐటిఐ డాట్ ఏపీ జీవో వి డాట్ ఇన్ లో ఈనెల 31వ తేదీలోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

త్రిపుల్ ఐటికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాలపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు నకు చెందిన కానూరు. సాధనాప్రియ (574 మార్కులు నూజివీడు, కింజరావు. కావ్యశ్రీ (573 మార్కులు) కొన్న. చాందినీ (561) శ్రీకాకుళం క్యాంపస్ కు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని అక్కడ కూడా మరింత బాగా చదివి పాటశాలకు, తల్లితండ్రులకు పేరుతేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. అలాగే సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి రోజా, ఉషశ్రీ ట్రిపుల్ ఐ టి కి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు తెలిపారు. ఈ కార్య మములో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, కమిటీ సభ్యులు విద్యార్థినిలను వారి తల్లదండ్రులను అభినందించారు.

సంక్షేమమే అజెండా : పిరియా విజయ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఏ ఒక్క పేద కుటుంభం ఇబ్బంది పడకుండా, ఆర్థికంగా సామా జికంగా వృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మిలు అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ సమన్వయంతో గురువారం 14,15వార్డుల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించగా జెడ్పీ ఛైయిర్‌పర్సన్, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని పలు ప్రజా సంక్షేమ పథకాల కోసం ప్రజలకు వివరించారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, వాలంటీర్ల ద్వారా సమగ్ర సర్వే జరిపి దక్కాల్సిన అన్ని రకాల పథకాలు అందించేలా సచివాలయాల ద్వారా పని చేయించడం జరుగుతుందని ఎవ్వరు అధైర్య పడాల్సిన పని లేదని, సంక్షేమమే అజెండాగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. వివిధ రకాల ధృవీకరణ పత్రాల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలను అందజేసారు. మున్సిపల్ ఆర్.ఐ అమర్, వైస్ ఛైయిర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు బచ్చు జగన్నాధం, నీలాపు లక్ష్మి, మున్సిపాలిటీ బూత్ మేనేజర్ బలివాడ ప్రకాష్ పట్నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బి.సి, ఎస్.సి, ఎస్.టి సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో మౌళిక వసతులు కల్పించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్.రవి అన్నారు. గురువారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు పలాస ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్నారని, వారికి మౌలిక వసతులు కరువయ్యాయని, తాగడానికి మంచినీళ్ల కూడా లేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈ వినతి పత్రంపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని తెలిపారు. తక్షణమే హాస్టల్ వార్డెన్స్‌తో సమావేశం చేసి వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆయనతో పాటు పవన్, ధను ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : గౌతు శిరీషా

విశాలాంధ్ర - మందస : టీడీపీతోనే రాష్ట్రాభి వృద్ధి చెందుతుందని పలాస నియోజకవర్గం ఇన్‌చార్జీ గౌతు శిరీషా అన్నారు. గురువారం నారాయణపురం పంచాయతీ కేసుపురంలో నిర్వహించిన మీ భవిష్యత్‌కు గారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ పాలనలోనే సాధ్యమని అన్నారు. అలాగే చీపి పంచాయతీలో బొందికారి, పుట్టురు గ్రామాల్లో మందస మండల టీడీపీ అధ్యక్షులు భావన దుర్యోదన ఆధ్వర్యంలో భవిష్యత్‌కు భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని, కొత్తపరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాకు తరలించారని అన్నారు. యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, సవంగి వాసు, మడియా ధర్మారావు, పుల్లా వాసు, లచ్చయ్య, సాలిన మాధవరావు, దామోదర్, తులసయ్య, జనార్ధన్, అడ్డి ఈశ్వరరావు, ధర్మారావు, నారాయణ, రట్టి లింగరాజు, ముంజేటి చంద్రశేఖర్, దేబాసిస్ పండా, సవర కోదండరావు, సవర చైతన్య, సవర బుద్ధు, సవర ఈశ్వరరావు, పసుపురెడ్డి నరేష్, గార వెంకటరావు, సవర రఘులు పాల్గొన్నారు.

పవన్ మాటలను వక్రీకరించిన వైసీపీ

జనసేన ప్రతినిధి పేడాడ రామ మోహన్

విశాలాంధ్ర - ఆమదాలవలస : జనసేనని పవన్ కళ్యాణ్ వాలంటీర్ల కోసం చేసిన వ్యాఖ్యలను వైసిపి ప్రభుత్వం వక్రీకరించి దుష్ప్ర చారం చేస్తుందని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేదాడ రామ్మోహన్ ధ్వజమెత్తారు. గురువారం వైసీపీ నాయకుల తీరుకు నిరసనగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటరీ ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా దుష్ప్రచారం చేస్తూ వైసీపీ నాయకులు గ్రామ వాలంటరీ లను రెచ్చగొట్టి చేస్తున్న ప్రచారంను తప్పుపట్టారు. పూటకో పార్టీ మార్చే తమ్మినేని సీతారాం కుటుంబానికి పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత ఏమాత్రం లేదన్నారు. అయన ఇంటి చుట్టూ చక్కర్లు కొట్టిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి మీద ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా అవినీతే లక్ష్యంగా నైపుణ్యం కలిగిన లక్షలాదిమంది యువతను కేవలం రూ.5వేలు ఇచ్చి వెకిరీ చేయిస్తు, యువతను వైసీపీ కార్యకర్తలుగా మార్చే ప్రయత్నము చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు భేసరతు గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆందోళన కారును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళి మోహన్, నియోజకవర్గం నాయకులు కొంచాడా సూర్యడు, రమణ, అప్పలరాజు, రాంబాబు, కొటేష్, పణి కుమార్,చంద్ర మాలి, శ్రీదర్, హర్ష, శ్రీనివాస్, తేజ, సురేష్, సతీష్, గణేష్, రాజు, కరుణ సాగర్, యశ్వంత్, హేమ సుందర్, రామకృష్ణ, తావిటి నాయుడు, రాజుకుమర్, జనసైనికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరాడంబరుడు చౌదరి సత్యన్నారాయణ

జిల్లాపరిషత్ మాజీ చైర్ పర్సన్ చౌదరి ధనలక్ష్మి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నిరాడంబర జీవితానికి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత శాసన సభ్యులు చౌదరి సత్యనారాయణ నిలువుటద్దం లాంటి వారని జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. చౌదరి సత్యన్నారాయణ జయంతి సందర్భంగా నగరంలోని సి ంహద్వారం, శాంతినగర్ కాలనీలోని గాంధీ స్మారక మందిరంలో ఆయన విగ్రహాలకు ఆయన కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి, రైతు కూలీ సంఘం నాయకులు తాండ్ర అరుణమ్మలు మాట్లాడుతూ భూస్వా మ్య కుటుంబంలో పుట్టిన చౌదరి సత్యనారాయణ విద్యార్థి దశలోనే స్వాతంత్రోద్యమ పిలుపునందుకుని ఉద్యమ బాట పట్టారని అన్నారు. 1926లో గాంధీజీ ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు జరిగిన యాత్రలో బొంతలకోడూరు, తిలారు. సారవకోట తదితర ప్రాంతాల్లో పుల్లెల శ్యామసుందరరావు, గౌతు లచ్చన్నతో కలిసి తిరిగారని వివరించారు. 1935లో బుడుమూరు రెవెన్యూ అధికారిగా సత్య నారాయణ పనిచేశారని తెలిపారు. కిసాన్, జాతీయో ద్యమంలో పాల్గొన్నందుకు అరెస్ట్ చేసి చీపురుపల్లి తాలుకా పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని వివరించారు ఆ తర్వాత ఆయన 1940లో రెవెన్యూ ఉద్యోగానికి రాజీనామా చేసి జాతీ యోద్యోమంలో భాగస్వామ్యులయ్యారని, ఇదే సంవత్సరంలోనే సత్యగ్రహంలో భాగంగా ఢిల్లీకి పాదయాత్ర చేసి అరెస్ట్ అయ్యారని పేర్కొన్నారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు జరిగిన కాంగ్రెస్ పాదయాత్రలో సత్య నారాయణ పాల్గొన్న గొప్ప ఆదర్శమూర్తి సత్యన్నారాయణ అన్నారు. ప్రెస్ క్లబ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం కూడా 1954లో గీతా సత్యాగ్రహంలో పాల్గొని పన్నుల నిరాకరణోద్య మంలో చురుకైన పాత్ర పోషిం చారని చెప్పారు. ఎమ్మెల్యేగా చౌదరి సత్యనారాయణ 1955 లో షేర్ మహమ్మదురం నుంచి కృషికార్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారని 1962లో స్వతంత్ర పార్టీలో చేరిన ఆయన 1967లో విశాఖ ఉక్కు ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో చౌదరి సతీష్, తాండ్ర సునీల్, బగాది కిషోర్. చౌదరి అవినాష్. బొడ్డేపల్లి రవి, జోషి, గౌరీ, బిర్లంగి రామ్మోహన్, నటుకుల మోహన్, జామి భీమశంకర్. బాడాన దేవభూషణరావు, పొన్నాడ రవికుమార్, శాస్త్రీ, గుత్తు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



విశాలాంధ్ర - టెక్కలి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోలను టెక్కలి వైసీపీ వాలంటీర్లు తగలబెట్టడాన్ని నిరసిస్తూ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని స్థానిక పోలీసులు జనసేన పార్టీ కార్యాలయం దగ్గర అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్ప డ్డాయి. సుమారు 250 మంది పార్టీ కార్యకర్తలతో ఇందిరా గాంధీ కూడలి వద్ద పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయటానికి బయలుదేరిన జనసేన కార్యకర్తలను టెక్కలి పోలీసులు సెక్షన్ 30 అమలులో వుందంటూ పార్టీ శ్రేణులను అడ్డుకున్నారు. ఇన్‌చార్జ్ కణితి కిరణ్ తన కార్యకర్తలతో టెక్కలి ఇందిరమ్మ కూడలికి బయలుదేరుతుండగా అకస్మాత్తుగా పోలీసులు పార్టీ కార్యాలయానికి చేరుకుని మీరు చేస్తున్న కార్యక్రమానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి అంటూ కార్యాలయం రోడ్డును దిగ్భంధించి కిరణ్ కుమార్ ను పార్టీ కార్యాలయం వద్దనే అడ్డగించి అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తరలించారు. పలువురు కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. అనంతరం స్టేషన్ నుంచి కిరణ్ బయటికి వచ్చి మీడియా ముఖంగా వాలంటీర్లపైన, మరియు వాళ్ళను ఉసిగొల్పిన నాయకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి రాజకీయ సంబంధంలేని చిరంజీవి కుమార్తెలపై, నాగబాబు కుమార్తెలను మధ్యలోకి లాగి అగౌరవంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం మహిళలను అగౌరవపరచడమేనని ఇలాంటి అగౌరవపరిచే చర్యలను మానుకోవాలని టెక్కలి వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి కి హితువు పలికారు. ఒకరిపై అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచించు కావాలని, ఇంకోసారి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై పనికిమాలిన దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుందని హెచ్చరించారు.

తాళ్లభద్రలో 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం తాళ్లభద్ర గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి నర్తు రామారావు హాజరై మాట్లాడారు. సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతగానో దోహదపడుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలతో పాటు ధృవపత్రాలు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, జెసిఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసిన సీఎం జగనన్న : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99శాతం పూర్తిగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అందుకోవాలన్నదే జగనన్న సంకల్పమని పేద కుటుంబాలకు అండగా సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమమని రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వమని అన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న మహోన్నత లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం తీసుకువచ్చిన "జగనన్న సురక్ష" వినూత్న కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం లోని రుగడ గ్రామ సచివాలయం లో నిర్వహించిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో, ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ కార్యక్రమ విశిష్ఠతను ప్రజలకు వివరించారు. కుల, మత, రాజకీయ బేధాలు లేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలియజేశారు. అవసర మైన సర్టిఫికెట్లను సేవా ఛార్జీలు లేకుండా 600 మందికి పైగా శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి శైలజ, ఎం ఈ ఓ కిలారి రాంబాబు, డిప్యూటీ తహసీల్దార్ భగాది వెంకట్ రమణ, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జగనన్న సచివాలయ మండల కన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్, రుగడ సర్పంచ్ ప్రతినిధి పెంటయ్య, ఆవలంగి సర్పంచ్ పి.పల్లవి, సచివాలయకన్వీనర్‌లు చెంచల రామకృష్ణ, దేవాది ఇంద్ర కుమార్, కోమనా పల్లి సర్పంచ్ ప్రతినిధి పల్లె గోవిందరావు, గ్రామ వాలంటీర్లు, గృహ సారదులు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు వెలమల బాలరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానంలో కషాయాలు తయారీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మండలం సింగుపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత నీమాస్త్రం అనే కషాయాన్ని తయారు చేయించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శివశంకర్ మాట్లాడుతూ ప్రకృతి సేద్య పద్ధతిలో కషాయాలు పిచికారి కీలకమని ఇవి పంటలపై పిచికారి చేయడం వలన మొదటి దశలోనే పంటకు హాని చేసే రసం పీల్చే పురుగు గుడ్లను అలాగే చిన్న పురుగులను నివారించుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రకృతి సేద్య పద్ధతిలో కషాయాలు తయారీకి ఎటువంటి ఖర్చు ఉండదని, పంటలపై పిచికారి చేయడం వలన అద్భుతమైన ఫలితాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హాజరయ్యారు.

- వరి పంటలో అజోల్లా వినియోగం తప్పనిసరి...గార.. మండలం కొయ్యన్నపేట గ్రామంలో వరి పంటలో అజోల్లా తప్పనిసరిగా వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తేజ అన్నారు. కొయ్యన్నపేట గ్రామంలో అజోల్ల ఉత్పత్తి మదర్ ఫీట్ తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ ఒక గొయ్యిలో టార్పాన్ వినియోగించి నీరు నిల్వ ఉంచి దానిలో అజొల్ల వేసుకున్నట్లయితే అది కొన్ని రోజులకు ఎక్కువగా అవుతుంది. వరి సాగు సమయంలో పొలంలో ఐదు కేజీల అజోల్లా ను వేసుకున్నట్ల యితే అది పొలం మొత్తం వ్యాప్తి చెంది నత్రజని ఎరువుగా బాగా ఉపయోగపడు తుందన్నారు. ఈ విధంగా ప్రకృతి సేద్య పద్ధతిలో పంటలకు బయట నుంచి తెచ్చి ఎరువులు ఏమీ ఉపయోగించకుండా సహసిద్ధంగానే సాగు చేసుకోవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సిబ్బంది పాల్గొన్నారు.

పురందేశ్వరిని కలిసిన ఉదయ్ భాస్కర్

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్ర రాష్ట్ర నూతన అధ్యక్షురాలగా దగ్గుపాటి పురంధేశ్వరి భాద్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడ పార్టీ కార్యాలయంలో గురువారం టెక్కలి నియోజకవర్గం బీజేపీ నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ మర్యాదపూర్వంగా కలిశారు. అతి త్వరలోనే పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేస్తామని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నట్లు అన్నారు. ఈయనతో పాటు నేషనల్ లేబర్ బోర్డ్ చైర్మన్ వల్లూరి జయప్రకాష్, బీజేపీ రాష్ట్ర పొలిటికల్ ఫీడ్ బ్యాక్ డిపార్ట్మెంట్ ప్రముఖ్ లంకా దినకర్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం తలతరియా.. సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడుతూ పేద మధ్య తరగతి వారికి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వారికి ఈ కార్యక్రమం ద్వారా గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందజేసే కార్యక్రమమే జగనన్న సురక్షా కార్యక్రమం అని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు కుటుంబాలకు కృష్ణ చైతన్య పరామర్శ... మండలం చెన్నైవలస మాజీ సర్పంచ్ బొమ్మాలి రాములు అనారోగ్యంతో మరణించడంతో బుధవారం ఆయన కుటుంబాన్ని పోలాకి జడ్పీటీసీ యువనాయకులు ధర్మానకృష్ణ చైతన్య పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరికైనా ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తేవాలని కోరారు. అదేవిధంగా హక్కులనుపంచాయతీ లచ్చన్నపేట గ్రామానికి చెందిన నక్క రామయ్య దరివాడ దుంగ నారాయణరావు, లింగాలవలస వాస జగన్నాథం, అల్లాడ మెడ వజ్రమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మండల అధ్యక్షుడు వాన గోపి, మండల పార్టీ అధ్యక్షుడు కనును సీతారాం, ఆ పార్టీ నేతలు బుక్క లక్ష్మణరావు, కర్నోలు ప్రసాదరావు, పొన్నాడ విజయ, కోస దామోదర్ రావు, తంగి మురళీకృష్ణ పైడి వికలారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి సేవలు అవశ్యకం

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మెట్టక్కి వలస గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించారు. సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు తెలుసుకొన్నారు. నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకొన్నారు..ప్రజలు విన్నవించిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులు ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన వైఎస్ జగన్మోహన్రెడ్డి లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలించడం ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్న పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రతి సచివాలయానికి ముఖ్యమంత్రి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారని ఆయా సమస్యలను పరిష్కరించాలనే సీఎం చిత్త శుద్ధికి ఇదే నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సచివాలయాల కోఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు,టౌన్ పార్టీ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, మామిడి రమేష్ కుమార్, బొడ్డేపల్లి అజంతా కుమారి, బొడ్డేపల్లి రవి, బొడ్డేపల్లి రమణ మూర్తి, బొడ్డేపల్లి రాజు, అనిల్, రవికాంత్, విజయ్ తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్య కర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రెడ్డిక కుల సమస్యల పై చర్చ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : నియోజకవర్గంలో రెడ్డిక కులస్థులు అధికంగా ఉన్నారని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు ఇచ్చిందని, ప్రస్తుత ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వంలో దాదాపు 56 బి.సి కులాలకు ఎటువంటి రాయితీలు అందట్లేదని నియోజకవర్గ టిడిపి రెడ్డిక బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్ అన్నారు. బాపూజీ కళామందిరంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో పాల్గొన్న కొల్లు రవీంద్ర ను కొండా శంకర్ ఆధ్వర్యంలో రెడ్డిక ఇతర సభ్యులు కలిసి రెడ్డిక కులస్థుల సమస్యలను ప్రస్తావించారు. రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రాంతాల్లో రెడ్డిక కులస్థుల సమస్యల డిమాండ్లు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్స్ స్కూల్ పేద కులాలకు చెందిన విద్యార్థులకు ప్రవేశాల్లో ప్రాధాన్యత కల్పించి, తగిన విద్యా సౌకర్యాలు అందివ్వాలని, రెడ్డిక కులస్తులకు సామాజిక భవనాలు ఏర్పాటు చేయాలని, 10 లక్షల రూపాయలతో వృత్తివరంగా లోన్లు ఇస్తూ 40% సబ్సిడీ ఇచ్చేలా కృషి జరపాలని కోరారు.

క్వారీ చోరీ నిందితులు అరెస్టు..నగదు స్వాధీనం

విశాలాంధ్ర - పలాస : మండలం రాజగోపాలపురం వద్ద ఉన్న అమ్మిరెడ్డి క్వారీలో ఈ నెల 10వ తేదీన జరిగిన చోరీ కేసులో ఐదుగురి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద లక్షా 40 వేల రూపాయలు నగదు, పనిముట్లు స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డిఎస్‌పి నాగిరెడ్డి తెలిపారు. గురువారం కాశీబుగ్గ పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సామవేశంలో ఆయన మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రం గుసాని ప్రాంతానికి చెందిన సవర శ్యామున్, రంగారావు (అరకభద్ర), జయరాం (రంప), జలుమూరి వాసు, జలుమూరి సురేష్ (మందస మండలం సొండిపూడి)కు చెందిన వీరు ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి దాటిన తరువాత క్వారీ వాచ్‌మెన్‌ను తీవ్రంగా గాయపర్చి లక్షా 40వేల రూపాయలను దోచుకున్నారని, వీరిని క్రైం బృందం 24 గంటల్లో అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. గడిచిన 9 నెలల్లో ఈ ప్రాంతంలో ఎటువంటి దొంగతనాలు జరగలేదని, దీనిని ఒక చాలెంజ్‌గా తీసుకొని కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు, క్రైం బృందానికి సూచలిచ్చి సహకరించారని తెలిపారు. శ్రీకాకుళంనకు చెందిన ఎస్.ఐ గఫూర్ పర్యవేక్షణలో నిందితులను ముందస్తు సమాచారం మేరకు గుర్తించామని అన్నారు. నిందితులను పట్టుకునేందుకు సహాయ పడిన క్రైం బృందం సిబ్బంది ఎస్.ఐ గఫూర్, శ్యామ్, త్రినాద్, నీలకంఠం, రామశంకర్‌లకు రివార్డులిచ్చి అభినందించారు.

బెంతు ఒరియాల సమస్య సీఎం దృష్టిలో ఉంచాం

- సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నాం

- జెడ్‌పి చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర - కవిటి : బెంతు ఒరియాల సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో ఉంచామని సత్వర పరిష్కారానికి కృషిచేసి న్యాయం చేస్తామని జెడ్‌పి చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ బెంతు ఒరియా కులస్తులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం మండలంలోని బల్లిపుట్టుగ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్పర్సన్ ఇండియా పిరియ విజయ సాయిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంతు ఒరియా సామాజిక వర్గానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేది విజయమ్మ సాయిరాజ్ తోనే అని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా, విద్యా దీవెన తదితర పథకాలు వర్తించని వారికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్రామ సచివాలయాల ద్వారా వర్తింపజేశామని అన్నారు. విశాఖపట్నం లో ఉన్న ఎనిమిది మంది అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే పథకాలన్నీ వర్తించేలా చేస్తామని అన్నారు. బెంతు ఒరియాల కుల ధ్రువీకరణ పత్రాల కోసం గతంలో క్షేత్రస్థాయిలో పలుమార్లు కమిషన్ సర్వే చేపట్టడం జరిగిందని ఒక్కసారి సర్వే చేపట్టి వెళ్లిన కమిషన్ మళ్లీ తిరిగి రీసర్వే చేసే దాఖలాలు లేవని అటువంటి పరిస్థితుల్లో సాయిరాజ్ చొరవతో తిరిగి కమిషన్ తమ మాట మీద తిరిగి సర్వే చేపట్టడం జరిగిందని అన్నారు. ఇది స్టేట్ పాలసీ కాదని సెంట్రల్ పాలసీ అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క అర్హునికి లబ్ధి చేకూరేలా జగనన్న సురక్ష పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. నిజమైన అర్హుల పక్షాన ఎవరైనా నిలుస్తారు అంటే అది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అనంతరం వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, సర్పంచ్ శ్రీకన్య దోలాయి, పీఎం తిలక్, ఎంపీటీసీ సభ్యులు మనోహర్ దోలాయి, ఎంపీడీవో సూర్య నారాయణ, ఉప తాసిల్దార్ పి.రామచంద్రరావు, మార్పు వెంకటేష్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌డిపోను అకస్మికంగా తనిఖీ చేసిన పుడ్‌కమిషన్ అధికారులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం కొత్తపేట గ్రామంలో సుంకరి రాముకు చెందిన రేషన్ డిపోను రాష్ట్ర పుడ్ కమిషన్ అధికారి జి.లక్ష్మిరెడ్డి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలో ఉన్న నిల్వలు, పేదలకు పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యాన్ని అమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పుడ్ కమిషన్ సభ్యులు గంజిమాలదేవి, సీఎస్‌డీటి కె. రాము, డిప్యూటీ తహసీల్ధార్ ఆర్. మధు తదితరులు ఉన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షులుగా అంబటి

విశాలాంధ్ర - పలాస : జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ ఆర్‌సి) పలాస నియోజక వర్గం అధ్య క్షునిగా అంబటి ఆనంద రావు నియమితుల య్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు కదిరి రాము ఆదేశాలు మేరకు పలాస ఎన్‌హెచ్‌ఆర్‌సి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొమర దేవరాజు నియామక పత్రాలు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పలాస నియోజక వర్గంలో కమిటీ బలోపేతం చేస్తూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాము మాట్లాడుతూ సమాజంలో హక్కుల హరణ, సామాన్యులపై హక్కుల పీడన పెరిగిపోతున్న నేపధ్యంలో ప్రజలల్లో మానవ హక్కులపై అవగాహన చేసి చైతన్యం తీసుకురావడం మనందరి బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవరాజు, తామాడ తులసి, మహేష్, గురుమూర్తి, కోవిరి దేవరాజులు పాల్గొన్నారు.

మాకు న్యాయం జరిపించండి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : నా భార్య అయిన మల్లిపెద్ది రమ స్కూల్లో మధ్యాహ్న భోజన పథక నిర్వాహకురాలుగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని చికిత్స పొందుతూ ఇటీవల కాలంలో మృతి చెందిందని, ఈ విషయమై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కలిసి విన్నవించడం జరుగుతుందని మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ రమా భర్త రమణమూర్తి కోరుతున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మండలంలో గల జాడుపల్లి గ్రామంలో నున్న పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో వంట చేస్తున్న సమయంలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఒకరైన నా భార్య మల్లిపెద్ది రమకు చీరకు నిప్పు అంటుకొని కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రమాదవశాత్తు 18/2/23న మృతి చెందిందని ఆమె భర్త మల్లిపెద్ది రమణ, అతని కుమారుడు కలిసి బుధవారం సాయంత్రం చాపర గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి పరిశీలన నిమిత్తం వచ్చిన రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యులు లక్ష్మీరెడ్డి, జి దేవిలకు కలిసి తన యొక్క సమస్యను తెలియజేసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఇదే విషయమై ప్రజాప్రతినిధులకు, అధికారులకు కలిసి విన్నవించమన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక నిర్వహణ సమయంలో ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని శరీరం కాలి మృతి చెందిన సంఘటన రాష్ట్రంలో ఇదే మొదటిసారిగా జరిగిందని, జరిగిన సంఘటనపై ప్రతి ఒక్కరు తగిన న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నారన్నారు. ఇదే విషయమై మండల స్థాయి నుంచి అందరి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సైతం ఈ విషయంపై కలిసి జరిగిన విషయాన్ని విజ్ఞాపన పత్రాలు అందించడం జరిగిందని తెలియజేస్తూనే మా కుటుంబానికి న్యాయం చేయాలని మృతురాలి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

పశుగ్రాసాలు వల్లనే పాల దిగుబడి

పశువైద్య సహాయ సంచాలకులు లోకనాధం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రియ పద్ధతులలో పశువులకు మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యసహాయ సంచాలకులు డాక్టర్ ఎం. లోకనాధం అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలో గల చీపుర్లపాడ పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో పశువైద్య అధికారి డాక్టర్ ఎల్. కిరణ్‌కుమార్‌తో కలిసి పాడి రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులకు ఉద్దేశించి మాట్లాడారు. శాస్త్రియ పద్దతులలో పశువులకు పశు గ్రాసాలు పండించి మేపినట్లు అయితే పశువులకు సులభంగా జీర్ణం అవుతుందని, కాల్షియం, బాస్వరం వంటి ఖనిజ లవణాలు మరియు ఎండిఇ వంటి విటమిన్లు మెండుగా ఉంటాయని అలాగే మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా లభ్యం అవుతాయని ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలు సబ్సిడీ పై అందజేయటం జరుగుతుందని పాడి రైతులు సద్వినియెగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి, పశుసంవర్ధక సహాయకుడు కూటికుప్పల ముకుందరావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం

- వైకాపా టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యమని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం మండలంలోని చీపుర్ల పాడు సచివాలయంలో ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి ఆద్వర్యంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, తహసీల్ధార్ జామి ఈశ్వరమ్మ అద్యక్షతన నిర్వహించారు. అందులో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అంటూ కొనియాడారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పార్టీని ఆదరించాలని వేడుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అరుపునుంచి ఎన్నోపథకాలను అందించి అన్ని విధాలుగా లబ్ధిపొందేలా ప్రజలకు అండదండలుగా ఉంటున్న పార్టీ వైసీపీయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాధం, దుక్క రోజారామక్రిష్ణ, కవిటి రామరాజు, సనపల లక్ష్మణరావు, హనుమంతు దాలయ్య, ఈవోపీఆర్‌డీ చైతన్య, వీఆర్వో జబీనా, కార్యదర్శి బి. నరేష్ , ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రధసారధి పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ఆర్

విశాలాంధ్ర - రణస్థలం : ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు చేపట్టడానికి విచ్చేసిన దగ్గుబాటి పురందేశ్వరి ని, గురువారం విజయవాడలో గన్నవరం ఎయిర్ పోర్ట్ లో ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేసిన పదవీ ప్రమాణ స్వీకారం నకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందేశ్వరి కి పట్టు శాలువ కప్పి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె చిరునవ్వులు చిందిస్తూ ఎన్ఈఆర్ ని ఉద్దేశించి మీ లాంటి నాయకులు పార్టీకి ఎనలేని బలం, మనం కలసి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని, నా వంతు సహకారం మీకు ఎల్లవ్పుడూ ఉంటుందని, ప్రజలతో కలసి మమేకం అయ్యేలా కార్యక్రమాలు అమలు చేయాలని, త్వరలో మీ నియోజకవర్గం పర్యటనకు వస్తానని భరోసా ఇచ్చారు. ఈ మాటలు విన్న అక్కడున్న పార్టీ సీనియర్ నాయకులు కొంతమంది అధ్యక్షురాలి ఆశీస్సులతో మీరు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గా పార్టీ తరుపున గెలిచి రావాలని, పార్టీ లో మీ గురించే ఎప్పుడూ చర్చ జరుగుతూ ఉంటుందని, విజయం సాధించగల సమర్ధమైన నాయకులు గా మిమ్మల్ని పార్టీ లోని ప్రతీ ఒక్కరూ అభిమానిస్తారని పేర్కొంటూ ఎన్ఈఆర్ ని అభినందిస్తూ, ఆల్ ది బెస్ట్ చెప్పడం చాలా మందిని ఆకర్షించింది.

అక్రమ కంకర తరలింపును అరికట్టాలని వినతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పెద్ద కొండ నుంచి విశ్వసముద్ర సంస్థ కు చెందిన యాజమాన్యం అక్రమంగా కంకర తరలించడానికి అరికట్టాలని సంతబొమ్మాళి తహశీల్దార్ కె లమయ్యకు స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి గురువారం ఫిర్యాదు చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రకృతి సహజ సిద్ధమైన సంతబొమ్మాళి కొండ నుంచి, అక్రమంగా కంకర తరలి పోతుందని అయినా ఎవరు పట్టించుకోవడంలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోర్టుకు సంబంధించి పనులు కోసం సంతబొమ్మాళి కొండ నుంచి పొక్లైన్లు తో త్రవ్వి టిప్పర్లతో ఏదేచ్ఛగా అక్రమంగా కంకర తరలిస్తున్నారని, అక్రమంగా ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించిన వ్యక్తులపై మేము అనుమతులు ప్రకారంగా తీసుకెళ్తామని సమాధానం ఇస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ కంకర రవాణా అరికట్టి, ప్రకృతి సహజ సిద్ధమైన పెద్ద కొండను కాపాడాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ తో పాటు స్థానిక వైకాపా నాయకులు కలింగపట్నం అప్పారావు, తదితరులు ఉన్నారు.

ఐకమత్యంతోనే ఎస్టీ సాధించుకుందాం : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర - అరసవిల్లి : తామంతా ఐక్యంగా ఉంటే ఎస్టీ సాధన సాధించుకోగలమని మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు అన్నారు. గురువారం మత్స్యకార మహాసభను స్థానిక బాపూజీ కళామందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొల్లు రవీంద్రబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకేంద్రంలో మత్స్యకారులంతా ఎస్టీ జాబితాలో చేర్చాలని 76రోజుల పాటు మత్స్యకారులు నిరసన చేశారని, అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న వైకాపా నాయకులైన ప్రస్తుత మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజులు తాము అధికారంలోకి వస్తే మత్స్యకారుల డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పి మోసగించారన్నారు. మత్స్యకారవృత్తిని కొంతమంది అంటరానితనంగా చూడడం బాధాకరమని, చేపలవేటతో గ్రామాల్లోకి వెళితే నీచు వాసన వస్తుందన్న భావనతో అగౌ రవపరుస్తున్నారని, ఇది తగదన్నారు. మత్స్యశాఖామంత్రి పలాసలో ఒక్క హార్బర్ కూడా మంజూరు చేయించుకోలేక పోయారన్నారు. ఇదిలా ఉండగా మత్స్యకారుల సభలో రాజకీయాలు మాట్లాడడం భావ్యం కాదంటూ మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మైలపల్లి మహాలక్ష్మి నిరసన చేవడుతూ సభ నుంచి వెనుదిరిగారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు చింతపల్లి సూర్యనారాయణ, చీకటి శ్రీరాములు, కేశవ రాంబాబు, కొమర కమల, బుర్రాప్రసాద్, మైలపల్లి నర్సింహం, దుమ్ము అశోక్ తదితరులు ఉన్నారు.

ట్రిపుల్ ఐటికి 11 మంది ఎంపిక

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో 2022-23 విద్యా సంవత్సరం నకు గాను 11 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖాధికారులు కిలారి రాంబాబు, తూలుగు షణ్ముఖ రావు లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు రాంబాబు, షణ్ముఖరావులు మాట్లాడుతూ హిరమండలం కేజీబీవీ పాఠశాల కు చెందిన బి.వనిత, బి.శైలజ, అవలంగి హైస్కూల్ కు చెందిన వి.శ్రీజ, తంప హైస్కూల్‌కు చెందిన జి.పూజిత, ఎం జ్యోత్స్నా, ఆర్ దేవీ శంఖర్‌లు, హిర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలలో సీట్లు లభించాయని మండలవిద్యా శాఖధికారులు కిలారి రాంబాబు, తూలుగుషణ్ముఖ రావులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పాఠశాల కమిటీ చైర్మన్ గొర్లె కృష్ణవేణి లు తెలిపారు. ఎం.హాసిని, పి.ఢిల్లేశ్వరావు లకు ట్రిపుల్ ఐటి ఇడుపులపాయలోను, వి.శ్రీహర్షినికు ఒంగోలులోనూ, కె.తేజేశ్వరరావుకు శ్రీకాకుళంలో సీట్లు లభించాయి. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కేశవరావు మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ఆచూకి లేని సర్వే డ్రోన్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ సర్వే జరుగుతున్న నేపధ్యంలో బుధవారం మండలం బెండి గ్రామంలో సర్వే చేస్తున్న 25 లక్షల రూపాయలు విలువైన డ్రోన్ ఆచూకి లేకుండా పోయింది. ఇలాంటి సంఘటన జిల్లాలో ఎక్కడా జరగకపోవడంతో సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మండల తహశీల్దార్ అప్పలస్వామికు బెండి సర్వేయర్ మీనాక్షి, గ్రామ రెవిన్యూ అధికారి వైకుంఠరావు, విఆర్‌వో వెంకటరావు, డ్రోన్ పైలెట్ యు.రామారావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో డ్రోన్ ద్వారా భూములను సర్వే చేసేందుకు ఎగురుతున్న సమయంలో డ్రోన్ ఆచూకి లేకుండా పోయిందని, దానికి కమ్యూనికేషన్ కూడా ఆగిపోయిందని తెలిపారు. మొత్తం 82 వే పాయింట్స్ గాను 74 వే పాయింట్స్ పూర్తి చేసుకొని 75వ వే పాయింట్స్ ప్రవేశించే సమయంలో జి బేస్ మోడెమ్‌కు సింగిల్స్ ఆగిపోయాయని తెలిపారు. ఈ విషయాన్ని ట్రినేటీ డ్రోన్ మేనేజర్ సర్వే సెటిల్‌మెంట్ మరియు ల్యాండ్ విజయవాడకు తెలియజేశామని, వారు ఇచ్చిన సూచనల మేరకు డ్రోన్ వెతికేందుకు ప్రయత్నించడం జరిగిందని అన్నారు. అయితే ఎంతటికి ఆచూకి లభ్యం కాకపోవడంతో పలాస డిఐవోఎస్, వజ్రపుకొత్తూరు, నందిగాం మండల సర్వేయర్లు డ్రోన్ కనిపించని ప్రాంతానికి వచ్చి వెతకడం జరిగిందని, అయినప్పటికీ ఇప్పటి వరకు దాని సమాచారం లేదని తెలిపారు. ఎవరికైనా డ్రోన్ కనిపిస్తే వజ్రపుకొత్తూరు తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందిస్తే తగిన రీత్య బహుమతి అందిస్తామని తహశీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు.

పాము కాటుకు గురై మహిళ మృతి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : తన దైనందిన రోజువారిలాగే పని చేసుకుంటున్న క్రమంలో పాము కాటుకు గురై ఆసుపత్రికి తీసుకుని వెళ్లినప్పటికే నందిగం దాలమ్మ (57) అనే మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబీకులు, స్థానికులు తెలియజేసిన వివరాల్లోకి వెళితే మండలంలోని చీపురుపల్లి గ్రామానికి చెందిన నందిగాం దాలమ్మ (57) గురువారం ఉదయం తన పెరడులో కల్లపు వేసినంతరం పూలను ఏరుతున్న సమయంలో విషసర్పం కాటు వేసిందని, వెంటనే దాలమ్మను కరజాడ ఆసుపత్రికి తరలించారు. దాలమ్మను ఆసుపత్రి వారు చూసినప్పటికే మృతి చెందిందని వారు తెలియజేసారని, స్థానికులు, కుటుంబీకులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మృతురాలు దాలమ్మకు భర్త మల్లేష్, ఇద్దరు కుమారులున్నారు. ఈ సంఘటన జరగటంపై చీపురుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.